క్లుప్తంగా

కలెక్టర్‌ను కలిసిన డీడీవో సునీతశర్మ



చిలకలపూడి(మచిలీపట్నం): కలెక్టర్ డీకే బాలాజీని ఆయన చాంబర్‌లో గురువారం గుడివాడ డివిజనల్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ డీడీవోగా నియమితులైన సునీతశర్మ మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం ఎంపీడీవోగా పనిచేస్తున్న సునీతశర్మ ఉద్యోగోన్నతిపై గుడివాడ డీడీవోగా నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నేపథ్యంలో ఆమె కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన అనంతరం బాధ్యతలు స్వీకరించారు.

చెడు అలవాట్లకు దూరంగా ఉండాలి

పామర్రు: విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ క్రమశిక్షణ కలిగి ఉండాలని సీఐ సుభాకర్ తెలిపారు. స్థానిక ఎస్‌కెఆర్ ఆర్‌జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు పలు అంశాలపై గురువారం అవగాహన కల్పించారు. ఎస్‌ఐ రాజేంద్ర ప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాలకు వచ్చేటప్పుడు, వెళ్లే సమయంలో తగు విధమైన జాగ్రత్తలు పాటించాలని సూచించారు.

పేకాట శిబిరంపై దాడి



నందివాడ: మండల పరిధిలోని రుద్రపాక శివారు గాజులపాడు గ్రామంలోలో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై పోలీసులు గురువారం తెల్లవారుజామున దాడి చేశారు. ఎస్‌ఐ కె. శ్రీనివాస్ తన సిబ్బందితో దాడి చేశారు. ఏడుగురు జూదరులు, ఏడుమొబైల్ ఫోన్లు, మూడు కార్లు స్వాధీనం చేసుకున్నారు. పేకాటరాయుళ్ల నుంచి రూ.1,40,200 నగదును స్వాధీనం చేసుకున్నారు. కేసు నమోదు చేశామని ఎస్‌ఐ చెప్పారు.

ఏఈపై విచారణకు ఆదేశాలు

పమిడిముక్కల: తోట్లవల్లూరు మండలం దేవరపల్లి గ్రామంలో అక్రమంగా విద్యుత్ సర్వీసులు మంజూరైన అంశంపై ఇంధనశాఖ జోక్యం చేసుకొంది. తోట్లవల్లూరు ఏఈ దేవదాస్‌పై విచారణకు ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి కె.విజయానంద్ ఆదేశాలు జారీ చేశారు. దేవరపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ సర్వీస్ మంజూరు చేసినట్లు, అలాగే కేటగిరీ–1లో సర్వీస్ నుంచి డెయిరీ ఫారంకు అనధికారికంగా విద్యుత్ వినియోగానికి అనుమతించినట్లు ఏఈపై ఆరోపణలు వచ్చాయి. దీనిపై సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శికి ఫిర్యాదు చేశారు. ఏఈపై మేనేజింగ్ డైరెక్టర్ (విజిలెన్స్), ఏపి ట్రాన్స్‌కో విచారణ జరపాలని ఇంధనశాఖ ముఖ్య కార్యదర్శి ఆదేశాలు జారీ చేసినట్లు శ్రీనివాసగౌడ్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

పామర్రు: విజయవాడ –మచిలీపట్నం జాతీయ రహదారిలో ట్రాక్టరును బైక్ ఢీకొట్టడంతో ఓ వ్యక్తి తీవ్ర గాయాలైన సంఘటన గురువారం చోటుచేసుకుంది. కొండిపర్రు గ్రామానికి చెందిన కుంపటి కిషోర్ బైక్‌పై జాతీయ రహదారిలో విజయవాడ వైపు వెళ్తున్నాడు. బైక్ పామర్రు అండర్ పాస్ పైకి చేరుకోగానే అదుపు తప్పి ట్రాక్టర్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో కిషోర్ తలకు తీవ్ర గాయాలయ్యాయి. బాధితుడిని 108లో మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

ఆరోగ్య సమస్యలపై అప్రమత్తంగా ఉండాలి

ముదినేపల్లి రూరల్: మహిళల ఆరోగ్య సమస్యలపై అప్రమత్తంగా ఉండాలని మండలంలోని గురజ పీహెచ్‌సీ వైద్యాధికారి కె.రాణి శిరీష బాణి అన్నారు. స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శ్రీహరిపురంలో ఉచిత వైద్య శిబిరాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడారు. ఎంపీటీసీ మరీదు వరలక్ష్మి, కోమర్రు సర్పంచ్ సాయికృష్ణ మాట్లాడుతూ వైద్యుల సూచనలను మహిళలు విధిగా పాటిస్తూ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ సందర్భంగా సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. గురజ పీహెచ్‌సీ సీహెచ్‌వో ఎన్. ముత్తయ్య, కె.జాన్‌పాల్, పి.సుందరమ్మ, లింక్ వర్కర్లు పాల్గొన్నారు.

పంచాయతీపై కక్ష ఎందుకు?



సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్, పాలకవర్గసభ్యులు

ముదినేపల్లి రూరల్: స్థానిక సంస్థలు బలోపేతం చేయాలని చెబుతున్న ప్రభుత్వం తమ పంచాయతీపై కక్ష కట్టినట్లు వ్యవహరిస్తోందని చిన్నకామనపూడి సర్పంచ్ చిట్టూరి నాంచారయ్యతో పాటు పాలకవర్గ సభ్యులు ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక పంచాయతీ కార్యాలయంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి పంచాయతీపై అధికారులు ప్రదర్శిస్తున్న నిర్లక్ష్యపూరిత వైఖరికి నిరసనగా ఆవేదన వ్యక్తం చేస్తూ మాట్లాడారు. పంచాయతీ పరిధిలోని 2.35 ఎకరాల ఊరచెరువు ఆక్రమణలకు గురికావడంతో సరైన గట్లు లేక నాలుగేళ్లుగా వేలం నిర్వహించలేకపోతున్నట్లు చెప్పారు. దీని వలన పంచాయతీ సుమారుగా రూ.8 లక్షల వరకు ఆదాయం నష్టపోవడంతో గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయామన్నారు. చెరువు ఆక్రమణలు తొలగించేందుకు సర్వే చేపట్టాలని మండల స్థాయి అధికారులతో పాటు జిల్లా కలెక్టర్‌కు విన్నవించినా ఎలాంటి ఫలితం లేదన్నారు. ఈ నెల 17న డివిజనల్ సర్వేయర్ సర్వేకు వస్తున్నారని తమకు సమాచారం ఇవ్వగా గతంలో జరిగిన పరిణామాలను వివరిస్తూ పోలీసు బందోబస్తు కల్పించాలని జిల్లా ఎస్పీకి వినతిపత్రం ఇచ్చామన్నారు. కింది స్థాయి అధికారులను బందోబస్తుకు అభ్యర్థించాలని ఎస్పీ చెప్పగా ఇదే విషయం స్థానిక పోలీసు అధికారులకు తెలిపామని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు లేనిదే తామేమి చేయలేమని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. అధికారుల సహాయ నిరాకరణ వెనుక ఆంతర్యం అంతుపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీలు చేసిన తీర్మానాలను ఖాతరు చేస్తే స్థానిక స్వపరిపాలన ఎలా సాధ్యపడుతుందని ప్రశ్నించారు. ఉపసర్పంచ్ డి.లక్ష్మి, సభ్యులు రామాంజనేయులు, ఫణి, సహదేవుడు, వీరకుమారి, గంగా, నాగమల్లేశ్వరి, ధనలక్ష్మి పాల్గొన్నారు.

పోషకాహారంతో ఆరోగ్యం



మాట్లాడుతున్న సీడీపీఓ విజయా ఫ్లారెన్స్

గుడివాడ టౌన్: చదువుకునే పిల్లలకు మంచి ఆహార పోషణ అవసరమని సీడీపీఓ విజయా ఫ్లారెన్స్ అన్నారు. పెద్దవీధి లోని 14, 16, 17 వార్డుల అంగన్‌వాడీ కేంద్రాల్లో రాష్ట్రీయ పోషణమాసం కార్యక్రమాన్ని గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయా ఫ్లారెన్స్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యంపై అప్రమత్తంగా ఉండటమే దీని ముఖ్య ఉద్దేశమన్నారు. సూపర్‌వైజర్ బీకేడి భవాని, బ్రిజితమ్మ, ఎం. గాయత్రిపాల్గొన్నారు.

పామర్రు: పోషకాహారంతో సంపూర్ణ ఆరోగ్యం చేకూరుతుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎన్.సత్యశ్రీ తెలిపారు. సాయి నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో సుపోషిత్ భారత్, సక్షం భారత్ అనే కార్యక్రమం గురువారం నిర్వహించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు సాలి శ్రీదేవి, స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

పమిడిముక్కల: తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సలీమున్నీసా సూచించారు. కృష్ణాపురం అంగనవాడీ కేంద్రంలో గురువారం పోషకాహార మాసోత్సవ కార్యక్రమం నిర్వహించారు. స్థూలకాయ నివారణపై అవగాహన కల్పించారు. అంగనవాడీ కార్యకర్త పరమేశ్వరి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కైకలూరు: క్రమం తప్పని పోషకాహారంతో చక్కటి ఆరోగ్యాన్ని సాధించొచ్చని ఐసీడీఎస్ ప్రాజక్టు సీడీపీవో డాక్టర్ ఎన్.దీప్తి చెప్పారు. కైకలూరు 15వ వార్డు వెలంపేట అంగన్‌వాడీ సెంటర్‌లో రాష్ట్రీయ పోషక మాసోత్సవాల్లో భాగంగా తల్లులు, గర్భిణులకు గురువారం అవగాహన కలిగించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎల్.మీనాకుమారి, టి.ఉషా, డి.కల్యాణి, ఎఎన్‌ఎం, ఆశలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

కొర్నిపాడు(పెదపారుపూడి): గర్భిణులు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషక విలువలు ఉన్న ఆహారం తీసుకోవాలని వెంట్రప్రగడ సెక్టార్ ఐసీడీఎస్ సూపర్ వైజర్ ఎం. శివనాగమణి అన్నారు. మండలంలోని కొర్నిపాడు పోషకాహారం మాసోత్సవాల కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు.



పామర్రులో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సత్యశ్రీ



పెదపారుపూడి మండలం కొర్నిపాడులో మాట్లాడుతున్న సూపర్‌వైజర్ శివనాగమణి

దేవస్థానాల్లో హుండీలు లెక్కింపు



గుడివాడలో విఘ్నేశ్వరస్వామి దేవస్థానం హుండీలో నగదు లెక్కిస్తున్న దృశ్యం

గుడివాడ టౌన్: స్థానిక మెయిన్ రోడ్‌లో వేంచేసియున్న విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానం హుండీ లెక్కింపు గురువారం జరిగింది. దేవదాయ శాఖ తనిఖీ అధికారి సుధాకర్ పర్యవేక్షణలో దేవస్థానం కాలక్షేప మండపంలో నిర్వహించిన లెక్కింపులో రూ.6,62,690 వచ్చినట్లు ఆలయ ఈఓ వై. శ్రీనివాసరావు తెలిపారు. ఇవి మే 19 నుంచి సెప్టెంబర్ 18వ తేదీ వరకు స్వామి వారికి వచ్చిన కానుకలు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

పామర్రు: మండల పరిధి జుఝువరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం హుండీ ఆదాయం రూ.58,390 వచ్చినట్లు ఆలయ ఈవో వర ప్రసాదరావు తెలిపారు. గురువారం ఆలయంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని ఆలయంలో 32 నెలల 13 రోజులకు భక్తులు హుండీలో సమర్పించిన కానుకలను లెక్కించామని చెప్పారు. దేవదాయ ధర్మదాయ శాఖ గుడివాడ తనిఖీ అధికారి సుధాకర్, పామర్రు ఏఎంసీ చైర్మన్ జన్ను శోభన్‌బాబుల సమక్షంలో లెక్కింపు జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సాయి, గ్రామస్తులు పాల్గొన్నారు.

కబడ్డీ అండర్ 20 బాల, బాలికల జట్ల ఎంపిక



అండర్ 20 జిల్లా స్థాయి కబడ్డీకి ఎంపికైన బాలుర జట్టు



జిల్లా స్థాయి కబడ్డీకి ఎంపికైన బాలికల జట్టు

పమిడిముక్కల: తాడంకి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జిల్లా స్థాయి కబడ్డీ బాల, బాలికల జట్లను ఎంపిక చేశారు. జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు నాంచారయ్య, కార్యదర్శి పిరాటి రవీంద్రబాబులు జట్లను ఎంపిక చేశారు. ఎంపికైన జట్లు ఈ నెల 25న విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటాయని తెలిపారు. ఎంపికై న జట్లను హెచ్‌ఎం ప్రసాద్ అభినందించారు.

లాటరీ పద్ధతిలో బార్ షాపు కేటాయింపు



లాటరీ తీస్తున్న ఇన్‌చార్జ్ జేసీ చంద్రశేఖరరావు

చిలకలపూడి(మచిలీపట్నం): లాటరీ పద్ధతిన గుడివాడ పట్టణంలోని బార్ షాపును గురువారం కేటాయించారు. ఎక్సైజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ లాటరీలో గుడివాడ పట్టణానికి చెందిన బార్‌కు దరఖాస్తు చేసుకున్న వారిలో ఇన్‌చార్జ్ జేసీ కె. చంద్రశేఖరరావు డ్రా తీయగా.. మసిముక్కు జలాచంద్రుడుకు రావటంతో ఆయనకు ఈ బార్ షాపును కేటాయించారు. ఇప్పటి వరకు జిల్లాలో 43 బార్‌షాపులకు గానూ 32 బార్ లకు డ్రా పద్ధతిలో కేటాయించినట్లు ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. గంగాధరరావు తెలిపారు. ఇంకా జిల్లాలో 11 బార్‌లు కేటాయించాల్సి ఉందని వీటికి త్వరలో మరో నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఏఈఎస్ భార్గవ్, సిబ్బంది పాల్గొన్నారు.

పరిసరాల శుభ్రతపై దృష్టి సారించండి



విద్యార్థులు, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్న హెచ్‌ఎం

మండవల్లి: పరిశరాల శుభ్రతపై విద్యార్థులు, తల్లిదండ్రులు దృష్టి సారించాలని హెచ్‌ఎం సీహెచ్ పిచ్చోడు చెప్పారు. అయ్యవారి రుద్రవరం మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో స్వచ్ఛ పక్వాడ కార్యక్రమం గురువారం నిర్వహించారు. విద్యార్థులు, తల్లిదండ్రులకు సమావేశం నిర్వహించి, పరిశుభ్రత, హ్యాండ్ వాష్, వర్షం నీళ్లను సంరక్షించుకోవడం వంటి చర్యలను వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు జయశ్రీ, మండవల్లి క్లస్టర్ సీఆర్ఎంటీ సుబ్రహ్మణ్యం, గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రకటన

[illegible]

రామలింగారెడ్డికి ఘన నివాళి



రామలింగారెడ్డికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కొడాలి నాని

గుడివాడ టౌన్: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు, రూరల్ మండలం లింగవరం గ్రామం మాజీ సర్పంచ్ గాదిరెడ్డి రామలింగారెడ్డి సంస్మరణ సభ గురువారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే కొడాలి శ్రీ వెంకటేశ్వరరావు (నాని), పలువురు వైఎస్సార్ సీపీ నాయకులు ఆయనకు నివాళులర్పించారు. లింగవరం గ్రామంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొడాలి నాని తెలిపారు. ఆయన మృతి లింగవరం గ్రామ ప్రజలకు, వైఎస్సార్ సీపీకి తీరని లోటన్నారు. వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకులు దుక్కిపాటి శశిభూషణ్, పాలేటి చంటి, ఎంపీపీ పెయ్యల ఆదాము, పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు మట్టా జాన్ విక్టర్, గంటా శ్రీను, కె. ఆంజనేయ ప్రసాద్, సీహెచ్ జోషి, పి. కృష్ణారావు, శంకరరావు తదితరులు ఆయనకు నివాళులర్పించారు.

27 నుంచి రాష్ట్ర స్థాయి బాస్కెట్‌బాల్ పోటీలు



గుడివాడ టౌన్: స్థానిక ఎన్టీఆర్ స్టేడియం ఆధ్వర్యంలో ఈ నెల 27 నుంచి 29 వరకు రాష్ట్ర స్థాయి ఓపెన్ ఇన్విటేషన్ బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహిస్తున్నట్లు స్టేడియం కమిటీ ఉపాధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు తెలిపారు. గురువారం స్థానిక స్టేడియం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. ఎన్టీఆర్ మెమోరియల్ పురుషుల బాస్కెట్‌బాల్ పోటీలు రాష్ట్ర స్థాయిలో నిర్వహించాలని కమిటీ నిర్ణయించిందన్నారు. బాస్కెట్‌బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా నియమ నిబంధనలు పాటిస్తూ ఈ పోటీలు జరుగుతాయన్నారు. విజేతలైన వారికి మొదటి బహుమతి, రూ 15 వేలు, రెండవ బహుమతి రూ 10 వేలు, మూడవ బహుమతి రూ. 7 వేలు, బెస్ట్ షూటర్‌కు రూ. 15 వందలు, బెస్ట్ ప్లేయర్‌కు రూ. 1500 బహుమతులు ఉంటాయన్నారు. పూర్తి వివరాలకు 8886926773 నంబర్లో సంప్రదించాలని కోరారు.

సమస్యల పరిష్కారం కోరుతూ వీఆర్‌ఏల ధర్నా



ముదినేపల్లి రూరల్: ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న వీఆర్‌ఏల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని వీఆర్‌ఏల సంఘ నాయకుడు డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ మండలంలోని గ్రామ రెవెన్యూ సహాయకులు స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం నిరసన ప్రదర్శన నిర్వహించారు. బలరాం, వసంతరావు, రాజేష్, సురేష్, ప్రసాద్, నూర్జహాన్, శివపార్వతి, భవానీ, గంగాధరరావు, అన్నామని, సునీత, సాయి, ముసలయ్య, కోటేశ్వరరావు, సుమతి, చంద్రకాంత్, హుస్సేన్ పాల్గొన్నారు.

మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక పోటీలు



గుడివాడ టౌన్: స్థానిక ఎస్‌పీఎస్ హైస్కూల్లో గుడివాడ రూరల్ మండలం స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో మండల స్థాయి క్రీడాకారుల జట్ల ఎంపిక జరిగినట్లు గుడివాడ డివిజన్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఫెడరేషన్ ఇన్‌చార్జ్ వై. కిరణ్ కుమార్ తెలిపారు. అండర్–14, అండర్–17 విభాగాలలో కబడ్డీ, ఖో–ఖో, వాలీబాల్, షటిల్ బ్యాడ్మింటన్, చెస్ వంటి క్రీడల పోటీలు నిర్వహించగా మండల స్థాయి పోటీలకు జట్ల ఎంపిక పూర్తయినట్లు చెప్పారు. ఈ పోటీల్లో బాలికలు 200 మంది, బాలురు 300 మంది పాల్గొన్నారని తెలిపారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారులు సీహెచ్ రజిని, జి.బాలాజి, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యానవన పంటల సాగుకు రాయితీ

ఉద్యానవన శాఖ డీడీహెచ్ జ్యోతి



శిక్షణ కార్యక్రమంలో మాట్లాడుతున్న డీడీహెచ్ జ్యోతి

పమిడిముక్కల: ప్రభుత్వం ఉద్యాన వన పంటల సాగుకు రాయితీ ఇస్తుందని ఆ శాఖ డీడీహెచ్ జ్యోతి తెలిపారు. అగినపర్రు రైతు సేవా కేంద్రంలో గురువారం జరిగిన రైతు శిక్షణలో ఆమె పాల్గొని మాట్లాడారు. కూరగాయల సాగుపై ఒక రైతుకు హెక్టారుకు రూ.24 వేలు, పూల సాగుకు హెక్టారుకు రూ.20 వేలు, పాత తోటల పునరుద్ధరణకు హెక్టారు మామిడికి రూ.24 వేల వరకు రాయితీ ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్‌పామ్ పథకంలో మొక్కల కొనుగోలుకు నూరుశాతం రాయితీ, ఒక హెక్టారుకు 143 మొక్కలు, దేశవాళీ మొక్కలకు రూ.20 వేలు, విదేశాల నుంచి దిగుమతి చేసుకొనే మొక్కలకు రూ.29 వేలు ఇస్తున్నట్లు చెప్పారు. ఆయిల్‌పామ్ వేసే రైతులకు మొదటి నాలుగు సంవత్సరములు ప్రధాన, అంతర పంటల నిర్వహణకు రూ.21వేలు ఇస్తున్నట్లు చెప్పారు. గన్నవరం వ్యవసాయ సహాయ సంచాలకులు సునీల్ మాట్లాడుతూ సామూహిక ఎలుకల నివారణకు నూరుశాతం రాయితీ ఇస్తుందని వెల్లడించారు. రైతులంతా ఒకేసారి సామూహికంగా ఎలుకల నివారణ చేపట్టాలని సూచించారు. ఈ పంట నమోదు ఈనెల 30వ తేదీతో ముగుస్తుందని రైతులు తప్పక నమోదు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఓ గణేష్‌రెడ్డి, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

ఘన వ్యర్థాల నిర్వహణపై అవగాహన



బహుమతులు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్ మనోహర్

గుడివాడ టౌన్: ఘన వ్యర్థాల నిర్వహణ పురపాలక సంఘంలో ఎంతో ముఖ్యమైన ప్రక్రియ అని మున్సిపల్ కమిషనర్ ఎస్. మనోహర్ అన్నారు. మున్సిపల్ కార్యాలయంలో శానిటేషన్, ఎన్విరాన్‌మెంటల్ సెక్రటరీలకు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురువారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలిండియా ఇనిస్టిట్యూట్ ఆఫ్ లోకల్ సెల్ఫ్ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం ఎంతో కీలకమైనదని చెప్పారు. వీటిపై శాస్త్రీయపరంగా, సాంకేతికపరంగా శిక్షణ అవసరమన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తెలుసుకుని ఆచరిస్తే చెత్త నుంచి సంపద పొందవచ్చునని పేర్కొన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ పి. శ్రీనివాసరావు, శానిటరి ఇన్‌స్పెక్టర్‌లు, ఇంజినీరింగ్ సిబ్బంది, శానిటరీ, ఎన్విరాన్‌మెంట్ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు. శానిటేషన్‌లో ఉత్తమ సేవలందించిన వారికి బహుమతులు అందజేశారు.

దాతలకు గ్రామస్తుల అభినందనలు



ఆలయాల అభివృద్ధిపై చర్చిస్తున్న గ్రామస్తులు

యలమర్రు(పెదపారుపూడి): దానం వెలకట్టలేనిదని సీతారామాలయం, అభయాంజనేయ స్వామి ఆలయాల కమిటీ చైర్మన్ సూరపనేని వెంకట సత్యనారాయణ అన్నారు. దాతలు ఇచ్చిన వితరణపై గురువారం గ్రామ ప్రముఖులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాటాడుతూ గ్రామానికి చెందిన చెరుకూరి రమేష్, సరోజిని దంపతులు సీతారామాలయానికి సుమారు రూ.10 లక్షల విలువ చేసే 5 సెంట్ల భూమిని వితరణగా ఇవ్వటం అభినందనీయమని చెప్పారు. దాత రమేష్ ఇచ్చిన స్థలంలో ఆలయాలకు ఆదాయం వచ్చేలా షాపింగ్ క్లాంపెక్స్ నిర్మాణ పనులకు దాతలు ముందుకు వచ్చారని పేర్కొన్నారు. మూల్పూరి శివరామప్రసాద్ జ్ఞాపకార్థం గద్దె విజయ్‌కుమార్, స్వాతి దంపతులు సుమారు రూ.1.50 లక్షలు మరోదాత గన్నె రామారావు జ్ఞాపకార్థం కుమారుడు గన్నె రాజశేఖర్ రూ.1.50 లక్షల నగదు వితరణగా అందించారని చెప్పారు. దాతలకు గ్రామస్తులు అభినందనలు తెలియజేశారు.

కొండలమ్మ దేవస్థానంలో దసరా ఉత్సవాలకు ఏర్పాట్లు



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ మోహన్, ఈఓ కొండలరావు తదితరులు

గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కొండలమ్మ అమ్మవారి దేవస్థానంలో దసరా నవరాత్రుల వేడుకల్ని అంగరంగ వైభవంగా నిర్వహించనున్నామని ఆ దేవస్థాన చైర్మన్ ఈడె వెంకట విష్ణు మోహనరావు (మోహన్) తెలిపారు. దేవస్థాన మీటింగ్ హాల్‌లో గురువారం జరిగిన ధర్మకర్తల మండలి సమావేశంలో ఆయన మాట్లాడారు. సభ్యులు తూము రాజ్యలక్ష్మీ, గుడ్లవల్లేటి వాణి, ముంగం ఆంజనేయులు, కళ్ళేపల్లి సుగుణ శేఖర్, మన్నెం వీర నాగేంద్రరావు, వడ్లమూడి రవీంద్రబాబు, పెద్దిబోయిన శ్యామలా దేవి, నూతలపాటి లక్ష్మీ పావని మరియు ఎక్స్– అఫీషియో మెంబర్ రుద్రపాక శరత్‌చంద్ర, శివ సంతోష్ శర్మ హాజరయ్యారు. సమావేశంలో ఈ నెల 22వ తేదీ నుంచి నిర్వహించే దసరా మహోత్సవాలకు చేయాల్సిన ఏర్పాట్లు గురించి ఈఓ ఆకుల కొండలరావు మాట్లాడారు. ప్రభుత్వ అధికారులు, రాజకీయ ప్రముఖులను ఆహ్వానించుట గురించి చర్చించారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు.

24న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

మండవల్లి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈ నెల 24న నిర్వహిస్తామని ఎంపీడీవో కె.రామలింగేశ్వరరావు గురువారం చెప్పారు. ఎంపీపీ పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గాప్రసాద్ అధ్యక్షతన నిర్వహించే సమావేశానికి ఎంపీటీసీలు, పలు శాఖల అధికారులు తప్పక హాజరు కావాలని కోరారు. ఎజెండా ప్రకారం శాఖల వారి ప్రగతిపై చర్చ జరుగుతుందని పేర్కొన్నారు. పూర్తి వివరాలతో అధికారులు రావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

పమిడిముక్కల: మండలంలోని మేడూరు, ముత్రాసిపాలెంలలో శుక్రవారం ఉదయం 7 గంటల నుంచి 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ శ్రీనివాసరావు తెలిపారు. విద్యుత్ లైన్ల మరమ్మతులు కారణంగా సరఫరా నిలిపివేస్తున్నామని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

రసాయనిక ఎరువులను తగ్గించాలి

ఘంటసాల: పంటల సాగులో రసాయనిక ఎరువుల వినియోగం తగ్గించాలని కేవీకే సమన్వయకర్త డాక్టర్ డి.సుధారాణి రైతులకు తెలిపారు. ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వారి ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రంలో ఇఫ్‌కో కంపెనీ సహకారంతో ఖరీఫ్ పంటల సాగులో మేలైన యాజమాన్య పద్ధతులపై అవగాహన, చర్చా గోష్ఠి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. వరిసాగులో యాజమాన్య పద్ధతులను, ఎలుకల నివారణ గురించి రైతులకు వివరించారు. కేవీకే శాస్త్రవేత్తలు రేవతి, మంజువాణి, వెంకటలక్ష్మి, యశ్వంత్, నవీన్, ఇఫ్కో మేనేజర్ నంద కిషోర్, మండల ఇన్‌చార్జి ఏవో డి.అనూష తదితరులుపాల్గొన్నారు.